

స్వర్ణోత్సవ వేడుకలకు హాజరైన పూర్వ విద్యార్థులు

కూనూరులో పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవం

జఫర్‌గఢ్, డిసెంబర్ 21 : మండలంలోని కూనూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవ వేడుకలు శనివారం ప్రారంభమయ్యాయి. పాఠశాల లో 1974 నుంచి 2024 వరకు (50 యేండ్లు) పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు శని, ఆదివారాల్లో అపూర్వ సమ్మేళనాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వరంగల్ ఎంపీ కడియం కావ్య, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ హాజరై దివంగత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలామ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఎంపీ కావ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వంతో పాటు దాతలు, పూర్వ విద్యార్థులు ముందుకు రావాలని కోరారు. కూనూరు పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు 50 బ్యాచ్‌లు హాజరై సమ్మేళనాన్ని జరుపుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు నాగమల్ల అశోక్ అధ్యక్షత వహించారు. కమిటీ బాధ్యులు వెంకటేశ్వర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, రాంరెడ్డి, జయపాల్‌రెడ్డి, కుమారస్వామి పాల్గొన్నారు.

పకడ్బందీగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే : ఎంపీడీవో

బచ్చన్నపేట, డిసెంబర్ 21 : గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో వెంకట మల్లికార్జున్ అన్నారు. శనివారం మండలంలోని ఆలింపూర్‌లో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఆయన పరిశీలించారు. ప్రజాపాలన దరఖాస్తులో నమోదు చేసిన కుటుంబాల వివరాలను తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెలాఖరులోగా సర్వే పూర్తి చేయాలని కోరారు. పంచాయతీ కార్యదర్శి రేవతి, ఏపీవో కృష్ణ, టీఏ కరుణాకర్ పాల్గొన్నారు.

టెన్త్‌లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

విద్యార్థినులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న శ్రీనివాస్

జఫర్‌గఢ్, డిసెంబర్ 21 : పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా అకాడమిక్ అధికారి శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని కేజీబీవీ, జఫర్‌గఢ్, ఉప్పుగల్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, మోడల్ స్కూళ్లను శనివారం ఆయన సందర్శించారు. కేజీబీవీ విద్యార్థినులకు దుప్పట్లు(బ్లాంకెట్లు) పంపిణీ చేసి వారితో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్ స్వప్న, శ్రీకాంత్, పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

కొడకండ్ల, డిసెంబర్ 21 : మండలంలోని ఏడునూతుల ప్రభుత్వ పాఠశాలలో శనివారం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు బుక్క ప్రవీణ్‌కుమార్ సోదరుడు బుక్క రవీందర్ జ్ఞాపకార్థం 120 మంది విద్యార్థులకు రూ.40 వేల విలువైన దుస్తులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్ వెంకటేశ్వర్లు, రేణుక, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రతిభ చూపిన విద్యార్థులకు కలెక్టర్ అభినందన

కలెక్టర్ నుంచి బహుమతులు అందుకున్న విద్యార్థులు

పాలకుర్తి, డిసెంబర్ 21: జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఆటల పోటీల్లో మండల కేంద్రంలోని కార్మెల్ కాన్వెంట్ హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపడంతో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా, డీఆర్‌డీవో ఎన్ వసంత అభినందించారు. అథ్లెటిక్స్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీల్లో విద్యార్థులు వెంకటేశ్, సాయి చరణ్, సుహాసిని, అక్షర ప్రతిభ కనబరిచి బహుమతులను అందుకున్నారు. వీరిని ప్రధానోపాధ్యాయురాలు లిజ్‌బేత్, పీఈటీ శ్రీనివాస్, ఉపాధ్యాయులు అభినందించారు. క్రిస్మస్‌ను పురస్కరించుకుని సుమారు 200 మంది పేదలకు దుప్పట్లు, చీరలు, నిత్యావసర వస్తువులను తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో ఆవుల రాములు, ఎంఈవో నర్సయ్య పంపిణీ చేశారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326503

PLOTS FOR SALE
★80% బ్యాంకు లోన్‌తో వరంగల్ హైవే ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, కంప్లీట్ CC రోడ్స్, ఎల్రక్రిసిటీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ ట్యాంక్‌తో. సంప్ర: 8109994456.
NT-326623

RENT
★3 Floors building for Rent, Each Floor has 3600sft. Ground Floor for Parking Place available, Opp: ASM Degree & PG Womens College, Fort Road, Warangal. M: 9849987808/8309884828
NTW-17386

★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

క్రీడాస్ఫూర్తితో విద్యార్థులు ముందుకెళ్లాలి

వరంగల్ ఎంపీ కడియం కావ్య, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

విజేతలతో ఎంపీ కడియం కావ్య, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, డిసెంబర్ 21 : ఓటమి భవిష్యత్‌లో గెలుపునకు పునాది కావాలని, విద్యార్థులు క్రీడాస్ఫూర్తితో ముందుకెళ్లాలని వరంగల్ ఎంపీ కడియం కావ్య అన్నారు. శనివారం స్థానిక ధర్మకంచ మినీ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి క్రీడల ము గింపు వేడుకలు జరిగాయి. ముఖ్య అతిథులుగా ఎంపీ కావ్య, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ కావ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించడంతోపాటు వారిని రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యేలా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ ఆటల్లో గెలుపొందడం కన్నా అందులో పాల్గొనడం ప్రధానమని పేర్కొన్నారు. క్రీడాస్ఫూర్తి భవిష్యత్‌లో విద్య, ఉద్యోగ, ఉపాధి, వ్యాపారాలతో పాటు అన్ని రంగాల్లో రాణించడానికి అవకాశం కల్పిస్తుందన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలోని తిమ్మంపేటలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల సముదాయాన్ని నిర్మించడానికి సర్కారు నిర్ణయం తీసుకుందని తెలిపారు. స్పోర్ట్స్ ఆడిటోరియం, ఇండోర్, ప్లే గ్రౌండ్ ఏ ర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం విజేతలకు గోల్డ్, సిల్వర్ మెడల్స్‌తో పాటు ప్రశంసాపత్రాలు ప్రదానం చేశారు. విజేతలు త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి ఆటల పోటీలకు వెళ్తారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ ఏసీపీ పార్థసారథి, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి వెంకట్‌రెడ్డి, డీఆర్‌డీవో వసంత పాల్గొన్నారు.

క్రిస్మస్‌ను ఘనంగా జరుపుకోవాలి

స్టేషన్ ఘన్‌పూర్ : క్రైస్తవులందరూ క్రిస్మస్ వేడుకలను ప్రేమ పూర్వక వాతావరణంలో జరుపుకోవాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం మండలంలోని శివునిపల్లిలో అధికారికంగా నిర్వహించిన మినీ క్రిస్మస్ వేడుకలకు ఆమె హాజరై కేక్ కట్ చేశారు. కావ్య మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశంలో క్రిస్టియన్లపై దాడులు చేయిస్తున్నదని ఆరోపించారు. మణిపూర్‌లో మైనార్టీలపై దాడులు జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరిస్తున్నదని విమర్శించారు. పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోం మంత్రి రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌ను అవమానించడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో డీఎస్ వెంకన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్యా శిరీష్‌రెడ్డి, క్రైస్తవ మత పెద్దలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు పల్లగుట్ట విద్యార్థుల ఎంపిక

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

చిల్పూరు, డిసెంబర్ 21 : ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి ఖోఖో పోటీల్లో మండలంలోని పల్లగుట్ట ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. మహిళల జట్టులో పల్లగుట్ట ఉన్నత పాఠశాల విద్యార్థినులు ప్రతిభ చూపి రెండో స్థానం సాధించారు. దీంతో ఈ నెల 27 నుంచి వరంగల్‌లో జరిగే రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు చిదురాల ఆర్యన, జీడి ప్రీతి, గద్ద సిరి చందన ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కేతిడి నరసింహారెడ్డి తెలిపారు. శనివారం పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో విద్యార్థులను పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీ దేవ్‌సింగ్, ఉపాధ్యాయులు అభినందించారు. మరోవైపు షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 15న స్టేషన్‌ఘన్‌పూర్‌లో జరిగిన ఎంపిక పోటీల్లో పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి కల కోటి గణేశ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. నల్లగొండలో ఈ నెల 23 నుంచి 25వ తేదీ వరకు జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో గణేశ్ పాల్గొంటారని హెచ్ఎం నరసింహారెడ్డి తెలిపారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

కొడకండ్ల, డిసెంబర్ 21 : మండలంలోని నర్సింగాపురం గ్రామానికి చెందని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, గౌడ సంఘం జిల్లా నాయకుడు పనస చంద్రమౌళి తండ్రి పనస పాపయ్య శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సిందె రామోజీ, జీసీసీ మాజీ చైర్మన్ గాంధీనాయక్, మార్కెట్ మాజీ చైర్మన్ పేరం రాము, రైతుబంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు దీకొండ వెంకటేశ్వర్ రావు మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బాకీ ప్రేమ్‌కుమార్, మాజీ వైస్ ఎంపీపీ మిట్టపల్లి వీరస్వామి, ప్రభాకర్, పట్టణ అధ్యక్షుడు వెంకటనారాయణ, మాజీ ఉపసర్పంచ్ కప్పల శ్రీనివాస్, దేశగాని సతీశ్, మంగ్యానాయక్ పాల్గొన్నారు.

కాంట్రాక్టర్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

జనగామ చౌరస్తా, డిసెంబర్ 21 : జనగామ పట్టణ సుందరీకరణ పేరిట రూ.20 కోట్లతో నిర్మించిన డివైడర్ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం పార్టీ జిల్లా, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కూలిపోయిన డివైడర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కనకారెడ్డి మాట్లాడుతూ నాసిరకం సిమెంట్, ఇసుకతో డివైడర్లు నిర్మించడంతో కొద్ది రోజులకే అవి కూలిపోయాయన్నారు. సదరు కాంట్రాక్టర్ వద్ద ఆ డబ్బులను రికవరీ చేసి బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇర్రి అహల్య, బూడిద గోపి, జోగు ప్రకాశ్, దేవదానం, వెంకటమల్లయ్య, విజేందర్, శేఖర్, కల్యాణి, ప్రశాంత్, లలిత, అంజమ్మ, రజిత, అనిత, మహేందర్, సురేశ్, కనకాచారి, శ్రీలత పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

పాలకుర్తి, డిసెంబర్ 21: అన్ని వర్గాలు, అన్ని మతాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బషారత్ గార్డెన్‌లో తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ ఫిస్ట్ వేడుకల్లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని క్రిస్మస్ కేక్ కట్ చేశారు. యశస్వినీరెడ్డి మాట్లాడుతూ అన్ని మతాల సారం ఒక్కటేనన్నారు. అందరి ఆశీస్సులతో పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ఆనంతరం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గుగ్గిళ్ల ఆదినారాయణ సహకారంతో జీపీ సిబ్బందికి దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హనుమంత్ నాయక్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో ఆవుల రాములు, పాలకుర్తి, తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు హనుమండ్ల తిరుపతిరెడ్డి, లావుడ్యా మంజుల భాస్కర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, జాటోత్ హమ్యా నాయక్, ఎర్రబెల్లి రాఘవరావు, ముద్దసాని సురేశ్, పాస్టర్లు మేడ జాన్‌పాల్, రడపాక ఆనందం, బట్టు కృష్ణమోహన్, నాయబ్ తహసీల్దార్ వేణుగోపాల్‌రెడ్డి, ఆర్ఐ రాకేశ్, హసీనా, గడ్డం యాకసోమయ్య, జలగం కుమార్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

పేరెంట్స్‌తో సమావేశంలో డీఈవో రమేశ్

సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో రమేశ్

దేవరుప్పుల, డిసెంబర్ 21: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు గుణాత్మక విద్య లభిస్తుందని, ఇందుకోసం ఉపాధ్యాయులు ప్రత్యేకంగా బోధించాలని జిల్లా విద్యాశాఖాధికారి రమేశ్ అన్నారు. మండలంలోని పెదమడూరు, చినమడూరులోని ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఎంఈవో కళావతి అధ్యక్షతన జరిగిన సమావేశాల్లో రమేశ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అర్హతగల ఉపాధ్యాయులు ఉంటారని, నిబద్ధతతో బోధిస్తారని తెలిపారు. వీరికి విద్యార్థులు, తల్లిదండ్రుల తోడ్పాటు అందించాలని కోరారు. ఆహార దినోత్సవం ప్రాధాన్యతను ఆయన వివరించారు. 60 రకాల పోషకవిలువతో కూడిన తెలంగాణ రుచికర వంటకాలను ప్రదర్శించారు. విద్యార్థులకు జంక్ ఫుడ్‌ను మాన్పించి ప్రతి నిత్యం వీటిని ఆహారంగా ఇస్తే మంచి ఆరోగ్యంతో పాటు చురుగ్గా ఉంటారని రమేశ్ తెలిపారు. జిల్లా బాలికా అభివృద్ధి అధికారి గౌసియా బేగం మాట్లాడుతూ బాలికల సాధికారిత విషయంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో కళావతి, పెదమడూరు పీఎస్ హెచ్ఎం పద్మారాణి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ అధ్యక్షులు శోభ, స్వరూప, ఉపాధ్యాయులు రాజనారాయణ,సత్యనారాయణ, ప్రవీణ, సురేశ్‌బాబు, సుమతి, వరలక్ష్మి, యోగేశ్వరి, సరిత, అంజిరెడ్డి, ప్రతాప్, రోజా పాల్గొన్నారు.

పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి

బచ్చన్నపేట : ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన భోజనం అందిస్తున్నామని, ఈ నేపథ్యంలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని ఎంఈవో వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఆలింపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. పోషకాహార విలువల గురించి వివరించారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పించడంలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులపై చర్చించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే అనుభజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని, అందుకే విద్యార్థుల సంఖ్యను పెంచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు విజయలక్ష్మి, మాజీ సర్పంచ్ బాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ మసూద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

23న విద్యుత్ సరఫరాకు అంతరాయం

స్టేషన్ ఘన్‌పూర్/జఫర్‌గఢ్, డిసెంబర్ 21 : స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌లోని మూడు మండలాల్లో ఈ నెల 23న విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో డీఈ వై.రాంబాబు తెలిపారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రఘునాథపల్లి, స్టేషన్ ఘన్‌పూర్ సబ్ స్టేషన్లలో 132/33 కేవీ అత్యవసర మరమ్మతులు చేపడుతున్నందున స్టేషన్ ఘన్‌పూర్, చిల్పూరు, జఫర్‌గఢ్ మండలాల్లో ఉదయం 9 నుంచి మద్యాహ్నం 2 గంటల వరకు కరెంట్ సరఫరాలో అంతరాయం ఉటుందన్నారు. రైతులు, వినియోగదారులు సహకరించాలన్నారు.

క్రీస్తుజ్యోతి ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

క్రిస్మస్ సంబురాల్లో మాట్లాడుతున్న విజయ్‌పాల్‌రెడ్డి

జనగామ రూరల్, డిసెంబర్ 21 : ప్రేమకు ప్రతిరూపం దైవమని, దేవుడిని స్మరించడం ద్వారా ప్రతిఒక్కరూ శాంతిని పెంపొందించుకోవాలని క్రీస్తుజ్యోతి ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ ఫాదర్ విజయ్‌పాల్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని యశ్వంతాపూర్‌లోని క్రీస్తుజ్యోతి ఇంజినీరింగ్ కళాశాలలో క్రిస్మస్ సంబురాలను ఘనంగా నిర్వహించారు. విజయ్‌పాల్‌రెడ్డి మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సేవా దృక్పదంతో ముందుకు సాగాలన్నారు. గౌరవ అతిథి ఇన్నారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ ప్రేమను పంచడం క్రిస్మస్ పండుగ ముఖ్య ఉద్దేశమన్నారు. అనంతరం విద్యార్థులు ఏసుక్రీస్తు జన్మవృత్తాంతాన్ని కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. కేక్ కట్‌చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ కళాశాల డైరెక్టర్ అగస్టీన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ రెడ్డి, కోఆర్డినేటర్ కరుణాకర్, సరిత, సంతోషి కుమారి, స్వప్న పాల్గొన్నారు.

దేశ ప్రజలకు అమిత్‌షా బేషరతుగా క్షమాపణలు చెప్పాలి

పాలకుర్తి, రఘునాథపల్లిలో నిరసన తెలుపుతున్న సీపీఎం, ఎస్ఎఫ్ఐ నాయకులు

పాలకుర్తి, డిసెంబర్ 21: రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌పై లోక్‌సభలో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోమంత్రి అమిత్‌షా భేషరతుగా దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సింగారపు రమేశ్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో సీపీఎం నేతృత్వంలో నిరసన తెలిపి ధర్నా చేశారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయంగా పబ్బం గడుపుకుంటున్నదన్నారు. రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్‌ను అవమానించిన అమిత్‌షా కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోమ సత్యం, చిట్యాల సోమన్న, వేల్పుల కొమురయ్య, మాసంపల్లి నాగయ్య, భూమ వెంకన్న, శివరాత్రి సోమయ్య పాల్గొన్నారు,

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి : భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను లోక్‌సభలో అవమానపర్చేలా మాట్లాడిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వెంటనే దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని సీపీఎం జిల్లా నాయకుడు పొదల నాగరాజు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద కార్యకర్తలతో కలిసి అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. నాగరాజు మాట్లాడుతూ రాజ్యాంగానికి వ్యతిరేకంగా కేంద్ర హోం మం త్రి అమిత్‌షా మాట్లాడడం క్షమించరానిదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ కడారి ఐల్లయ్య, శాక సాంబరాజు, అంజ య్య, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పొదల లవకుమార్, గొడుగు రమేశ్, బాషాకర్ల అక్షిత్‌చ రొయ్యల మహేశ్, కనుకరాజ్, హరీశ్, అనిల్ పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పార్లమెంట్‌లో అనుచిత వ్యాఖ్యలు చేశారని సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్ అన్నారు. దీనికి నిరసనగా మండల కేంద్రంలో అమిత్‌షా దిష్టిబొమ్మను పార్టీ శ్రేణులతో కలిసి దహనం చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ అంబేద్కర్‌ను అవమానించిన అమిత్‌షా వెంటనే కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళన కొనసాగిస్తామన్నారు. మండల కమిటీ సభ్యులు మిన లాపురం ఎల్లయ్య, తాడెం రాములు, ఇంజ ఎల్లయ్య, ఈదమ్మ, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి దండుగుల మురళీకృష్ణ పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు

కొనసాగుతున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరసన

జనగామ చౌరస్తా, డిసెంబర్ 21 : సమగ్ర శిక్షా ఉద్యోగులను (ఎస్ఎస్ఏ) రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం నాటికి 12వ రోజుకు చేరాయి. దీక్ష శిబిరం వద్ద ఎస్ఎస్ఏ ఉద్యోగులు చెవిలో పూలు పెట్టుకొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. వీరికి టీపీటీఎఫ్, గ్రామీణ వైద్యుల అసోసియేషన్, విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎస్ఎస్ఏ ఉద్యోగులకు వెట్టిచాకిరి నుంచి విముక్తి కల్పించాలని అన్నారు. ఎస్ఎస్ఏ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. ఎస్ఎస్ఏ, కేజీబీవీ ఉద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడి హోదాలో కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు తాడూరి రమేశ్, ప్రధాన కార్యదర్శి బైరగోని దయాకర్ గౌడ్, కోశాధికారి గోలి రవిందర్‌రెడ్డి, గోరంట్ల యాదగిరి, ఎండబట్ల శ్రీనివాస్, రాజ్ కుమార్, రొయ్యల రాజు, తరేశ్, కిషన్, మధు, అన్నపూర్ణ, రాధిక, మహాలక్ష్మి, సునీత, రాణి, సోని, దీనామణి, విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎర్రోజు రామస్వామి, అంబటి రాజయ్య, ఆర్ఎ